ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1953 సం॥ ఫిబ్రవరినెల 15-వ తేదీ ఆదివారము

కథానిక

చంద్రుడి ప్రణయం

శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు

డొంకరవతల చీకటిపడితే ఎవ్వరూ అటువైపు రానిచోట ఒక పెద్ద రావిచెట్టు వుంది ఆ రావిచెట్టునీడలో ఒక చిన్న పూరిపాక, ఆపూరిపాకలో ఒక ముష్టివాడు నివసిస్తున్నాడు

ముష్టివాడిపేరు చంద్రుడు అటు వంటి మంచిపేరు వాడి తోటివాళ్లలో మరెవ్వరికీ లేదు అసలుపేరు వాడి తలిదండ్రులు పెట్టిందికాదు పన్నెండో ఏటే దిక్కు లేనివాడయ్యాడువాడు అప్పటినుంచీ తిన పూరిపాకకు పెత్తనదారు తన తండ్రి అయ్యాడు తలిదండ్రులు పెర్సిపోయిన భిక్షాటనవృత్తినే అవలంబించి పొట్టగడుపుకు నేవాడు అప్పుడు వాడి పేరు ఏదో వుండేది అందరూ వాళ్లు యిష్టంవచ్చినట్లు వాడి ఆకారాన్ని, వయస్సును దృష్టిలోవుంచుకుని దానికి పరిపాటిట్లు వచ్చిన పేరుతో పిలిచేవారు అంతివరకూ వాడికి ఒక స్థిరమయిన పేరులేదు కాని రానురానూ వాడి శాంతం ముఖాని కంతటికీ పన్ని తెచ్చే చల్లటి చిరునవ్వూ తోటి విచ్చగాళ్లందర్నీ ఆకర్షించింది అందుచేతనే వాడికి బాగా ఆలోచించి 'చంద్రుడు' అని నామకరణం చేశారు అప్పటినుంచీ వాడా పేరుతో పిలవబడ్డాడు ఊళ్లో వాళ్లకిమాత్రం వాడిపేరు ముష్టివాడే

చంద్రుడు రోజూ ఉదయాన్నే లేస్తాడు ముఖం కుళ్లిం చేసుకున్న తర్వాత రాత్రి మిగిలిన అన్నమేదో కాస్త తింటాడు అప్పుడు వాడి మనస్సు చాలా ఉల్లాసంగా వుంటుంది చెట్టునీడన్నూర్చుని తనకు వచ్చిన పాటలు కొంతసేపు పాడుకుంటాడు అప్పటికి చాలావరకూ పొద్దుపోతుంది ఊళ్ళోనివారు యిటువైపు రాకపోకలు సాగిస్తారు అందుకని పాటలపెట్టాడు అప్పుడే ముష్టికి బయలుదేరాడు అదిలు యివాళ ఏమన్నా దొరుకుతుందో దొరకదో అన్న భయంకూడా వుండదు వాడికి తనకు నా అన్నవాళ్లు ఎవరూ లేరు తన ఒక్క పొట్ట గడచిపోవాలంటే ఎక్కువసేపు వీధులవెంట తిరగకుండా అవసరంలేదు. నాలుగిళ్ల వాళ్లు దయతలిస్తే తన కాలోజుకి యిబ్బందిలేదు ఇదీ వాడి ధైర్యం అందుచేత తన యిష్టంవచ్చినట్లు పొద్దు పోవటం అయింతర్వాతకూడా అక్కడినుంచీ కదలకుండా కూర్చుంటాడు వాడి యింటికి యిరవైగజాలదూరంలో ఒక రోడ్డు వుంది అది పొరుగూర్లకు కూడా పోతుంది దాని మీద బడి చేసే మనుష్యులవంకా, పరిగెత్తే కార్ల వంకా, సైకిళ్లవంకా చూస్తూవుంటాడు తులోపల ఎవరైనా తోటిరకాలువచ్చి పలకరిస్తే వాళ్లతో ఆకబురూ యీకబురూ చెప్తూ కూర్చుంటాడు ఎండ బాగా నెత్తిమీదికి వచ్చింతర్వాత తోలె భుజాన తగిలించుకుని యింటివూరి లోకి పోతాడు రెండుగంటలు అలా బాటసారులధ్యూ తిరిగేసరికి తోలెనిండుతుంది "వీడు యింత బలంగా వున్నాడుకదా, ఎందుకు ఏదయినా పనిచేసుకుని బ్రతకకూడదూ?" అని ఎవరైనా కోపంవచ్చి బాలుగుతిట్టినా చంద్రుడు కోపం తెచ్చుకోక తలవంచుకుని అక్కడినుంచి వెళ్లిపోతాడు ముత్తానికి అతనికి పరిపాటేదానికంటేఎక్కువే దొరుకుతుంది ఇంటికి వచ్చింతర్వాత ఎవరైనా స్నేహితుడ్నిపిలిచి అతనికి కూడా యింత పెడతాడు వాడి పగటి కార్యక్రమం యీ విధంగా ముగుస్తుంది ఇక సాయంత్రం చంద్రుడు లేచేటప్పటికి కడివరవుతూంటుంది ఎని మిదింటివరకూ స్నేహితులతో గడిపి అప్పుడు తిరిగి వేటకు బయలుదేరుతాడు పదయ్యేటప్పటికి అరబస్తాడు తిట్లుతిని దొరికినదాంతో యింటికి వస్తాడు ఇదీ అతని దైనిక కార్యక్రమం ఇంతకంటే మరెందులోనూ శ్రద్ధ కలిగించుకోడు తెలియని విషయాలని గురించి తెలుసుకోవాలనీ, యింకా రెండు మూడు రోజులకు పరిపాటే సంభారం కూడా యిప్పుడే జాగ్రత్త చేసుకుందామని వాడికి కోరిక లేదు

ఈవిధంగా చాలా సంవత్సరాలు గడిపాడు చంద్రుడు ఇప్పుడు వాడికి యిరవయిఏళ్ళుఅయినా వంటరి జీవితమే సాగిస్తున్నాడు ఎవరయినా హితులు ఏమిరాచంద్రా ఇంకెన్నాళ్లు రా వంటరితనం మనవాళ్లలో ఎవరి వయినా చూసి మండిపేసుకోరా అని పలహాయిస్తే వాడు చిరునవ్వు నవ్వి నాకప్పుడే ఆ భారమెందుకు పోనిద్దూ అయినా తొందరేంలే అని జవాబిచ్చేవాడు వాడికేమయినా ఏకాంతివాసమే కాబోలు

* * *

ఒకరోజు చంద్రుడు కూడూలుగా లేచి కాలకృత్యాలు నెరవేర్చుకుని ఎండ బాగా వ్యాప్తిచెందేవరకూ గడిపి అప్పుడు తోలితగిలించుకుని బయలుదేరాడు. ఆరోజు ఎంగుళో ఎక్కువ వీధులు తిరగకుండానే వాడి తోలి నిండింది కులాసాగా యీలపేసుకుంటూ వెనక్కి మరలాడు చంద్రుడు వాడిపాక అంతిదూరంలో వుందనగానే అక్కడి ఒక యువతి కూర్చుని వున్నట్లు కనిపించింది వాడికి వెంటనే పెద్దపెద్ద అడుగులు వేసుకుంటూ చెట్టు దగ్గిరికి వచ్చాడు చెట్టునానుకుని కూర్చుంది ఒక అమ్మాయి వయస్సు పద్దెనిమిదేళ్లకు మించగు ఆమె స్థితి చూస్తే యింకా కొంతసేపటిలో సోలిపోయేటట్లు వుంది ధరించిన దుస్తుల విషయంలో చంద్రుడికి ఏమీ మింగలేదు ఆమెనుచూసి చంద్రుడు భాలా విచిత్రపడ్డాడు ఎందుకో వాడి మనస్సు ఆనందంతో పురకలు వేసింది మెల్లగా దగ్గరకుచేరి "ఎవరమ్మాయి నువ్వు?" అని ప్రశ్నించాడు

మూసుకుపోతున్న కళ్ళను ఆమె బలవంతంగా తెరిచి చంద్రుడివంక దీనంగా చూసి "ఆకలి" అని చెప్పబోయి మాటరాక చేతులతో సంజ్ఞమాత్రం చేయకలిగింది ఆమె స్థితి చూసి చంద్రుడి హృదయం కరిగిపోయింది "ఎలాగయినా పాకలోకి రాగలవా?" అని అడిగాడు ఆమె అంగీకారంగా తల వూపింది కాని పోనవచ్చి పడిపోయేటట్లువున్న ఆమె అక్కడిదాకా ఎలా పడిచివస్తుంది? చంద్రుడు మరేమీ సంకోచించకుండా ఆమె వద్దుంగ్రింద చేయివేసి నిలబెట్టి ఆమెను తన చేయివూతనిచ్చి మెల్లిగా తన పాకలోకి తీసుకుపోయి ఒకమూల గోడకి ఆనిచ్చి కూర్చోబెట్టాడు ముందు నీళ్ళు ఆమె ముఖంమీద జల్లి పపర్యలు చేసి తర్వాత తన తోలెవిప్పి అందులో విది ఆకులో పగంపెట్టి ఆమె ముందు వుంచాడు ఆమె చాలా అప్యాయంగా నూ, ఆరాటంతోనూ తన ఆకలి తీరేటట్లు తిన్నది ఎన్నడూ స్త్రీ స్పర్శ ఎరుగని చంద్రుడికి యింతకుముందు ఆమెను పట్టుకుని తీసుకువచ్చేటప్పుడు ఏమిటో, వళ్ళు పులకరించినట్లయింది వాడు ఆ ఆనందపారవశ్యంతో ఆమె అన్నం తింటున్నకొద్దీ సేపూ మెరుస్తున్న ఆ కళ్లవైపు కుతూహలంతో చూడసాగాడు

ఆమెకు కడుపునిండా తర్వాత చంద్రుడివైపు తలఎత్తి కృతజ్ఞతతో చూసింది అప్పటికి గాని తనను రక్షించిం దెవరో తెలియలేదు అతను ఒక బిచ్చగాడని తెలుసుకుంతర్వాత చాలా పొసుగయంగామారి "దయపోతున్న నన్ను రక్షించావు బాబూ నీకేవిధంగా కృతజ్ఞత చూపించాలో తెలియటంలేదు" అన్నది చంద్రుడు ఆమెవంక విచిత్రంగామారి ఆపలెవరు నువ్వు? ఇక్కడెందుకు పోనవచ్చి పడిపోయే స్థితిలో పడివున్నావు?" అని అడిగాడు

మెరుస్తున్న ఆమెకళ్లు అశ్రుపూరితాలయాయి ఆమె ఎందుకు ఏడుస్తున్నదో చంద్రుడికి అర్థంకాలేదు కొంచం కంగారుపడి నీకుబాధ కలిగించానా? అని ప్రశ్నించాడు ఆమె తల వంచుకుని మెల్లిగా "లేదు" అని జవాబిచ్చింది

"మరెందుకు ఏడుస్తావు? అని అతను తిరిగి అడిగాడు కాని ఆమె ఎటువంటి సమాధానం చెప్పక తలఎత్తి ఒకసారి అతని ముఖంలోకి దీనంగా చూసి వూరుకుంది

"నీ పేరేమిటి?" మరల అడిగాడు చంద్రుడు

"కమల" ఆమె చెప్పింది చంద్రుడికి ఆమెపేరు చాలా ఆకర్షణీయంగా కనిపించింది ఆమె ఎవరో, ఎందుకని యిలావచ్చిందో అడిగి తెలుసుకోవాలని కుతూహలం కలిగింది వాడికి తన వంటి ముష్టిదే అనుకుందామంటే యీ వూళ్ళో తను ఆమెను ఎప్పుడూ చూడలేదు ఒకవేళ పరాయివూరు దికౌదచ్చు ఇలా అనుకుని కమలను తిరిగి ప్రశ్నించాడు ఆ విషయంలో ఈసారి ఆమె అతని కోరికను నిరాకరించలేదు కొన్ని నిమిషాలు మాత్రం నుట్లాడకుండా వూరుకుని తన కథను చెప్పింది

చిన్నప్పుడు కమల భోగభాగ్యాల్లో తులతూగింది ఆమె తండ్రి చాలా ధనవంతుడు వ్యాపారంచేసి చాలా డబ్బుగడించాడు ఆమెతల్లి తను చిన్నతనాన వున్నప్పుడే మరణించింది అప్పటినుంచీ తండ్రే ఆమెను అత్యంత ప్రేమతో పెంచుతూ వచ్చాడు రెండో పెళ్లి కూడా చేసుకోలేదు తన కూతురు మీద ప్రేమకు ఎక్కడ అవాంతరం కలుగుతుందోనని కాని కాలం చాలా విచిత్రము ఇంది ఇక కమలకు వివాహం తలపెడదామని ఆమె తండ్రి ఆలోచిస్తూ వుండేరోజుల్లో అతని వ్యాపారానికి ఒక పెద్ద దెబ్బతగిలింది కోటికి పడగెత్తుతామని ఆశపడిన అతను దికారై కూర్చున్నాడు అతని ఆస్తిఅంతా నాశనమయిపోయింది ఆ వెంకట్లో కొంతకాలానికి అతను మరణించాడు కమల దిక్కులేనిదయింది ఆమె బందువులెవ్వరూ ఆమెను పోషించటానికి యిష్టపడలేకపోయారు చివ్వరికి భిక్షాటనమేదిక్కయింది మేడలుకట్టినవూళ్లో కట్టెలు మోయటానికి మనస్సు అంగీకరించకయీ వూరికి యిలా వచ్చేసింది ప్రయాణబడలికచేత, శక్తిలేకపోవటంచేతా ఎక్కడకుపోతాటానికి తోచక యిక్కడ చెట్టుక్రింద కూలబడింది సొమ్మసిలి పడిపోయేసితిలో వుండగా చంద్రుడువచ్చి రక్షించాడు ఇదీ ఆమెచెప్పినదాంట్లో సారాంశం

అంతానిని చంద్రుడు చాలాసేపు ఆలోచించాడు క్రమక్రమంగా అతని ఆలోచనలు చాలా వున్నతస్థాయిలోకి పోయాయి పెదవులమీద చిరునవ్వు మొలకరించింది ఆమెవంక నిదానంగా చూస్తూ "నీ కభ్యంతరం లేకపోతే నొకమాటచెప్తా వింటావా?" అన్నాడు కమల ఏమిటన్నట్లు యితని వంక ప్రశ్నార్థంగాచూసింది తను ఆలోచించినదేమో చెప్పటానికి కొంతసేపటవరకూ సిగ్గుచేత తటపటాయించాడు చంద్రుడు చివ్వరికి ఎలాఅయితే నేం అట్లునట్లుగా "చూడుకమలా నేను ఎకాకిని నీలాగే నాకూ యీ ప్రపంచంలో నా అన్నవాళ్ళు ఎవ్వరూ లేరు మరి నీ కిష్టమైతే నాతోపాటూ యిక్కడే వుండు" అని చెప్పాడు కమల యిదివిని చంద్రుడివంక పరిశీలనగా చూసింది ఒకరికళ్ళలో మరొకరి రూపాలు ప్రతిఫలించాయి ఇద్దరూ పరవశిత్వంచెందారు కమల చేతాలు ఆనందంతో కొంతిబంతింగా ప్రకాశించాయి ఆమె ఏమీ జవాబు చెప్పలేక సిగ్గుపడితలవంచుకున్నది చంద్రుడు తిరిగి ప్రశ్నిద్దామనుకున్నాడు కాని అప్పటికే ఆమె ఎదస్సులోని వుద్దేశం అర్థమయిపోయింది ఆమె రెండు చేతులూ తన చేతుల్లోకి తీసుకుని నా జీవితం ధన్యం చేశావు కమలా అన్నాడు

ఆరోజు రాత్రి చల్లని వెన్నెలలో భూమిమీద చాపలు మాత్రం పరుచుకుని పవ్వళించారు వాళ్ళు భూమిమీద చంద్రుడి ఆనందం చుసి ఆకాశంలో విహరించే చంద్రుడు పక్కన నవ్వాడు చాలా మధురంగా గడిచింది వారికారాత్రి

మరునాడు చంద్రుడి కోసంవచ్చిన స్నేహితులు యింట్లో క్రొత్తఅమ్మాయిని చూసి ఎవరని అడిగారు. "నా భార్య' అని జవాబిచ్చాడు అతను సిగుతో నిండిన చిరునవ్వుతో వాళ్ళు ఆశ్చర్యపోయారు "ఎవరికైనా చేసుకోరా? అని యిదివరకు ఎప్పుడైనా అడిగితే "నాకెందుకు అప్పుడే అని జవాబిచ్చేచంద్రుడు యిపుడు తనంతటతాను ఒక అమ్మాయిని తెచ్చుకున్నాడంటే నిజంగా చాలా వింతగా కనిపించింది కాని ఆ అమ్మాయి లోని ప్రత్యేకతను గమనించి చంద్రుడి అదృష్టాన్ని అభినందించి వెళ్లిపోయారు ఆమెవూరూ, వివరాలూ అడిగితే ఏదో పర్దిచెప్పి పంపించేవాడు చంద్రుడు కాని అసలు విషయం చెప్పలేదు చెప్పవలసిన అవసరం కనిపించలేదు వాడికి

రోజులు గడుస్తున్నాయి కాని కమల వచ్చిన నాటినుంచీ చంద్రుడి జీవితంలో విచిత్రమైన పరిణామం కలిగింది అంతకు ముందు తను ఎవరి కోసం జీవిస్తున్నాడో తెలీదు. తనను ప్రేమ గా చూసే వాళ్లు లేనేలేరు తనకు పుపర్యలుచేసి పంతోషపెట్టేవారు అప్పుడెవరున్నారు? కాని యిప్పుడు తను ఎవరికోసం జీవిస్తున్నాడో అర్థమయింది తనను పంతోషపెట్టి తన పంతో పాన్ని పంచుకు పెభార్య వుద్భవించింది జీవితం అంటే ఏమిటో తెలుసుకోగలిగాడు ఇప్పుడు పూర్వంలాగా తన యిష్టంవచ్చినట్లు ప్రవర్తిస్తే జరగదు తన అలవాట్లన్నీ మార్చుకుని

(8 వ పేజీ చూడుడు)



ఇంద్రగిరి చంద్రగిరుల మధ్యనున్న సుందర సరోవరం

గోమతేశ్వరస్వామిమహామస్తకాభిషేకం

శ్రీ కే సుబ్బరామప్ప

మైసూరురాష్ట్రంలోని సుప్రసిద్ధ జైనయాత్రాస్థలమైన శ్రవణబెళగొళ గ్రామంలో ఫిబ్రవరి 18 నుండి మార్చి 5 వరకు గోమతేశ్వరస్వామికి మహామస్తకాభిషేక ఉత్సవాలు జరుగుతున్నవి సుమారు నాలుగైదు లక్షలమంది యాత్రికులు రావచ్చునని అంచనా వేసుకుని ప్రభుత్వంవారు తగిన వసతులను రేషనింగ్ పదార్థాల పరిఫరాలకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు ఇట్టి మహామస్తకాభిషేకం 12 సంవత్సరాల కొకసారి మాత్రం జరుగుతుంది లోగడ 1940 లో జరిగింది

ఈవరకే శ్రవణబెళగొళ గ్రామంలోని చిన్నా పెద్దా ఇండ్లన్నీ బాడుగకు తీసుకుతీసుకోబడినాయి సౌకర్యాపరిస్థితుల్లో రు రోజు బాడుగకు కూడా పుష్కలీకరించని యిండ్లకు ఇప్పుడు రు 100 మొదలు రు 600 వరకు పెరిగింది

హాసన్ పట్టణానికి 31 మైళ్ళ దూరంలో యీ జైనుల యాత్రాస్థలం వుంది. దీనిని సమీపించుటకు యింకా 7 కి॥మైళ్ళ దూరంనుంచే ఇంద్రగిరి చంద్రగిరి అనే జంటకొండలయొక్క మనోహరదృశ్యాలు కనిపిస్తాయి ఇంద్రగిరి పైభాగానవున్న 57 అడుగుల గోమతేశ్వరుని శిలావిగ్రహం సూక్ష్మంగా కనిపిస్తుంది ఈ మనోహర దృశ్యాలను చూచిన వంటనే యాత్రికులకు మహదానందాన్ని చేస్తే స్థలపురాణాన్ని తెలుసుకోవాలనే కుతూహలం కలుగుతుంది ఈ రెండు కొండలమధ్య విశాలమైన కోనేరువుంది చంద్రగిరి, ఇంద్రగిరులు సుమారు పంద్రెండు వేల మంది తపోనిధులచే పునీతమైనట్టి పర్వతాలు చంద్రగిరిమీద అనేకమైన దేవాలయాలున్నాయి ఇది హిమాచల్ చంద్రగుప్తుని సమాధిస్థానమని ప్రతీతి మహామహిమోపేతులైన భద్రబాహుతీర్థంకరునిపుత్రులైన భరత, బాహుబలి అనేవారు భౌతికరాజ్యసంపత్తి కోసరం దృష్టి, అంబు యుద్ధాలను చేసిన పిమ్మట పెద్దవాడైన బాహుబలి భరతుణ్ణి ఓడించెను దీని మూలానగల్గిన తీవ్రవిరక్తి వైరాగ్యాన్ని అవలంబించి బాహుబలి యుద్ధరంగమందే సన్యాసం స్వీకరించెను కిమ్మట భరతుడు పట్టంగాధిపతిత్వాన్ని పొందినాడు ఈ బాహుబలియే ఇంద్రగిరిమీద వెలసివున్న గోమతేశ్వరీ విగ్రహం ఇదియిచ్చటి స్థలపురాణం

గోమతేశ్వరుని ముఖం శాంతస్వభావంతో కూడివుంది ఎంతసేపు చూచినా తృప్తికలగదు ఈ దివ్యమూర్తిని రక్షించడానికి ప్రపంచమేమన్ని చేకూర్చడానికి 12 సంవత్సరాల కొకసారి యిక్కడ యీ విగ్రహానికి మస్తకాభిషేకం జరుగుతుంది అప్పుడు అభిషేకానికి వెయ్యిన్నూట యెనిమిది కలశాలను పెట్టి వాటిలో పాలు, పెరుగు, చెఱకురసము, పెంద లైన స్నిగ్ధపదార్థాలను నింపి వాటికి పూజాపురస్కారాలు జరుపుతారు ఎమ్మట 108 కలశాలను ముందుగనే ఎక్కువమూల్యానికి యేర్పాటైనవారికి యిస్తారు వెయ్యింటిని వేలంపాటలకంగా వెలకట్టుతారు కొన్నవారు వీటిని తీసుకొనిపోయి స్వయంగా పొరుగవలపైయొక్క గోమతేశ్వరునికి అభిషేకం చేయవచ్చు దీనికి గాను మైసూరు ప్రభుత్వంవారు "అభిషేక అధికారి" అని ఒకరిని నియమించారు గోమతేశ్వరునికి తొలుత అభిషేక పూజాపురస్కారములను దిగంబరులైన జైన మతసన్యాసులు నిర్వహిస్తారని అంటున్నారు జైనులలో దిగంబరులని శ్వేతాంబరులని రెండు తెగలు రెండో తెగవారు మాత్రం వస్త్రాలను ధరిస్తారు

ఈ విగ్రహం పాదాలవద్ద ఒక శిలా శాసనం చూడవచ్చును ఈ విగ్రహాన్ని మధురకు రాజైన మల్లరాజుయొక్క మంత్రి చాముండరాయుడు ప్రతిష్ఠించెనని ఇది వెయ్యేండ్లు స్థావరంగా వుండగలదని చెక్కబడివుంది ఇంద్రగిరిపైవున్న ముఖ్యవిగ్రహం క్రింది భాగాన 24 మంది తీర్థంకరులయొక్క సుందర విగ్రహాలున్నాయి ప్రతివిగ్రహం ప్రక్కనా ఆయా తీర్థంకరుని పేరుగల ఫలకం వేయబడివుంది ఈ తీర్థంకరులందరూ ప్రపంచంలోశాంతి, అహింస మొదలైన తత్వాలను వ్యాప్తి చేసినవారని ప్రతీతి

విగ్రహ వైశిష్ట్యము

గోమతేశ్వరుని విగ్రహం 57 అడుగుల యెత్తుగల్గి ప్రపంచంయొక్క అద్భుతవస్తువులలో ఒకటిగ పరిగణింపబడింది కాని యింత దొడ్డమూర్తిని చూచినప్పుడు చిన్నబిడ్డలుకూడా గాభరాపడరు సూరారువంతర్షరాల తరబడి గాలి, వాన, ఎండల తాకిడుకు విగ్రహంయొక్క హృదయసలంపైనా మరికొన్ని అవయవాలపైనా చీలికలు యేర్పడినాయి ఈ పగుళ్ళనుపూడ్చి స్వభావయుతమైన శిలవలె కన్పించునట్లుచేయడానికి వివిధశాస్త్రజ్ఞులతో కూడిన ఒక ఉపసంఘాన్ని ప్రభుత్వంవారు నియమించారు విగ్రహ పైభాగంవరకు పోయి సందర్శించడానికి అనుకూలంగ పెద్దపెద్ద పొరుగవలను నిర్మించారు వీని మూలముగ అందరును పోయి విగ్రహాన్ని స్పృశించి దర్శించడానికి అనేకమంది యాత్రికులు ఇప్పటికప్పుడే వెళ్లి చూచివచ్చుచున్నారు ఈ పొరుగవల మూలమున ఎక్కువ స్థావిమానిని చేతులు, చెవులు ముక్కు కన్నులను స్పృశించి తన్మూలానగలుగు ఆందము నుభవించి వచ్చు యాత్రికులను చూచుటకు మనోహరముగా నుండును క్రింది భాగమునుండి చూచినప్పుడు చిన్నవిగా కనిపించు అవయవములు విగ్రహముయొక్క తల భాగమును సమీపించినతోడనే చాల పెద్దవిగ కనిపించును విగ్రహము యొక్క ముక్కు నోరు ఇవి రెండూ ఒక్కొక్కటి 8½ అడుగులుండును, కన్నుబ్బలు 4 అడుగులు, చెవులు 8½ అడుగుల పొడవుండును

రాతిమంటపము

ఇంద్రగిరియందు మరియొక మంట పము చాల విచిత్రముగ నిర్మితమై వుంది దీనికి తగిన అస్థిభారమేకట్టి రాళ్ళచేత నే ఒరిగింపబడి సుందరముగ నిర్మితమై వుంది దీని ప్రక్కనే ఒక నిర్మల సరోవరం వుంది దీనిలో యెల్లప్పుడూ మంచినీరు సమృద్ధిగా దొరుకునని చెప్పబడుతుంది

చంద్రగిరి

ఇంద్రగిరి యెదుటనే అంత యెత్తులేని యింకొక కొండవుంది దీనిపేరు చంద్రగిరి దీనిపైన 60 అడుగుల యెత్తు వుండే ధ్వజస్థంభంవుంది ఇంతయెత్తు కుండే యీ స్తంభం ఒకరాతిలో చెక్కబడివుంది దీనిచెంతనే అనేక కలలైన సుందర విగ్రహాలు ప్రతిష్ఠింపబడివాయి ఒకదైవ ప్రభ సగంవరకు పూడిపోయిన భరతేశుని విగ్రహం వుంది గోమతేశ్వరుని విగ్రహం ఉత్తరదిక్కువకూ భరతేశుని విగ్రహం తూర్పు దిక్కువకూ వుండటానికి కారణం యాద్ధతీవ్రతనుగల్గిన వైరాగ్యాన్ని సూచిస్తున్నదని అంటారు చంద్రగిరి మీదినుంచి చూచినట్టయితే ఇంద్రగిసైన నుండే గోమతేశ్వరునికి జరిగే పూజాపురస్కారాలు అభిషేకాలు దక్కగా కనిపిస్తాయి ఈ పర్వతాలమీద విల్చిచూస్తే చుట్టూవుండే మనోహర దృశ్యాలు నేత్రోత్సవాన్ని కల్పిస్తాయి

1951 సం॥ జూలై 9 తేదీన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ క్షేత్రాన్ని దర్శించి ఆశ్చర్యచకితుడై తన అభిప్రాయాన్ని ప్రేక్షకుల పుస్తకంలో తన ప్రశంసను వ్రాసివున్నారు మస్తకాభిషేకవేళ నెహ్రూగారు కూడా రావచ్చునని అనుకుంటున్నారు

చెన్నపురి ఆంధ్రులదే

శ్రీ అయ్యాదొరాచార్య కవి

నేను కొంతకాలము కడపమునుపు శ్రీ కాళహస్తిరాజాగారి వంశచరిత్రను "పట్టాభిషేక పంచాశతి" యను పేరుతో పద్యకావ్యముగా రచింపవలసిన యవసర మేర్పడినది అందువలన శ్రీ కాళహస్తి సంస్థానమువందలి రాజవంశచరిత్రను సంపాదించితిని అదిగాక కాళహస్తిలోను నూజివీడు సంస్థానములోను భద్రాచల సంస్థానములోను కార్యదర్శులుగా బని చేయుచుండిన వారి వద్దగి కొన్ని విషయములు సేకరించితిని అందలి విషయములలోకెల్ల నన్నవి వానిలో ముఖ్యముగా చెన్నపురివిగూర్చి చెప్పబడు కొన్నవాధారములనుమాత్రమే యీ దిగువ వివరించెదను. మొట్టమొదట ఆంగ్లేయులీ దేశమునకు వ్యాపారార్థమై వచ్చినప్పుడిచ్చట చంద్రగిరిలో విజయనగరపు రాజవంశజులలో నొకరగు శ్రీరంగరాయలవారు కోటకట్టుకొని పరిపాలించుచుండిరి అప్పుడు కాళహస్తి సంస్థానాధీశులు శ్రీరంగరాయలవారికి పాసుంతులై యుండిరి వారి రాజ్యము కంచి, మదరాసువరకు వ్యాపించియుండెను అందుచేత తూర్పు సముద్రతీరమున కొక కోటను గట్టుకొని వ్యాపారము చేయుట కాంగ్లేయులు కొంత స్థలము నిమ్మని కాళహస్తిరాజు పడిగిరి కాళహస్తిరాజు చంద్రగిరిలోని శ్రీరంగరాయలకు లోబడిన వారగుటచే శ్రీరంగరాయల సమ్మతినిబడిసి తూర్పు సముద్రతీరమందలి చెన్నపట్టము ఆంగ్లేయులకిచ్చి దానికి చెన్నపట్టణమను పేరు పెట్టునట్లు నియమించిరి ఆంగ్లేయులదట్ట పోర్టుసెంటు జార్జి అను కోటనుగట్టి దానికి మదరాస్ అనియు చెన్నపట్టణమనియు పేరు పెట్టినట్లు తెలియుచున్నది ఇప్పుడదట నివిధ భాషలవారిసంఖ్య హెచ్చుగా నున్నంతమాత్రమున మదియాంధ్ర దేశము గాకపోదు అది మొదటనుండియు ఆంధ్రరాజులది, ఆంధ్ర ప్రజలది

ఈ క్రింది శాసనాధారముల నిబ్బటపాధ్యమైనంతే సంగ్రహముగా వ్రాయుచున్నాను

క్రీ॥ 1585 లో దామర వెంకటప్పనాయనివారు శ్రీరంగరాయలవారికి సహాయమొనర్చి ఖారీము న్నగు మహమ్మదీయులగెల్చి రాయలవలన వందవాసి, చెంజి కాళహస్తిజాగీరులను బడిసినట్లు చెప్పబడినది వీరి తర్వాత మఱియొక వెంకటప్ప నాయనివారు కరిమండలకోస్తాంతియు నాయకులైయుండిరి ఆ కాలమున ఆంగ్లేయులు వర్తకాభివృద్ధికై యీ దేశమునకువచ్చి యొక రేవుపట్టణమును నిర్మించుకొనుటకై స్థలమునిమ్మని వెంకటప్పనాయనివారి వద్దనుగా వారు శ్రీరంగరాయల సమ్మతినిబడిసి యిప్పుడు ఫోర్టుసెంటు జార్జి అను కోటను గట్టియుండు రేవుపట్టణమును ఆంగ్లేయులకిచ్చిరి అని శాసనము గలదు క్రీ॥ 1640 లో ఆంగ్లేయులకిచ్చినట్లున్నది అటుతర్వాత కోటకట్టబడినది 1648 లో తిప్పాజీకోలంబుపై ఆంగ్లేయులకు పాలనాధికారమును నియమబడినట వ్యాపారసుంకమును మన్నింపబడెనని వ్రాయబడినది 1658 లో కంపెనీవారి రాజధానిగా మారినదట ఈ విషయము "గజట్ ఆఫ్ సదరన్ ఇండియా" అను దక్షిణయిండియా చరిత్రమునందు 172 వ పుటలో నున్నది "1689 లో మదరాస్ అని చెప్పబడు కుప్పమును ఆంగ్లేయులకు దామర వేంకటాద్రి నాయనివారు ఇచ్చునట్లు సమ్మతించిరి అయినను విజయనగర రాజవంశజులలో నొకరును చంద్రగిరి విప్పము పాలించుచున్నవారును, నాయనివారికి పైయధికారిగా నున్నవారునగు శ్రీరంగరాయలయొక్క సమ్మతియు నిందులకు గావలసియుండెను 1640 మార్చి నెల 1 వ తేదీ ఆలాగున రాయలచే నింగ్లీషువారికి సన్నదు యీయబడినది"అనియు 'జార్జాక్రాడు డిస్ట్రిక్టు మాన్యుయల్' 21 వ పుటలో "కాళహస్తిపాళయగారు కంపెనీ సూపరింటెండెంటు అగు మాస్టర్ ఫ్రాన్సిస్ జే దొరగారిని తమయిలాఖాలో పిచ్చి చేరవలయునని బడివాయి ఒకజిల్లా ప్రజ సగంవరకు పూడిపోయిన భరతేశుని విగ్రహం వుంది గోమతేశ్వరుని విగ్రహం ఉత్తరదిక్కువకూ భరతేశుని విగ్రహం తూర్పు దిక్కువకూ వుండటానికి కారణం యాద్ధతీవ్రతనుగల్గిన వైరాగ్యాన్ని సూచిస్తున్నదని అంటారు చంద్రగిరి మీదినుంచి చూచినట్టయితే ఇంద్రగిసైన నుండే గోమతేశ్వరునికి జరిగే పూజాపురస్కారాలు అభిషేకాలు దక్కగా కనిపిస్తాయి ఈ పర్వతాలమీద విల్చిచూస్తే చుట్టూవుండే మనోహర దృశ్యాలు నేత్రోత్సవాన్ని కల్పిస్తాయి

1951 సం॥ జూలై 9 తేదీన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఈ క్షేత్రాన్ని దర్శించి ఆశ్చర్యచకితుడై తన అభిప్రాయాన్ని ప్రేక్షకుల పుస్తకంలో తన ప్రశంసను వ్రాసివున్నారు మస్తకాభిషేకవేళ నెహ్రూగారు కూడా రావచ్చునని అనుకుంటున్నారు

ఒక గంటలో యోచనను
కామస్తంభన
రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును
పడిపడిపోయిన వీర్యమను గట్టి తరచును
విరాళమొందిన పృదులయందు శక్తి ఉత్సాహము నిచ్చును వర్ధన్ కిట్ రు 8-0
మదన మంజరీ ఫార్మసీ
184, చైనాబజార్ రోడు మద్రాసు
బెజవాడ శ్రీనివాసపెడికర్ రోడ్డు సాక్షర్ రోడు
రాజమండ్రి ఈశ్వరరావుక్లినిక్ పెద్దాపురం రోడు
పెద్దూరు అర్యన్ ఫార్మసీ ప్రధానరోడు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావలె

సుదరాసు రేసులు
1952 53
ఫిబ్రవరి సమావేశము
ఆదివారము 15 ఫిబ్రవరి 1953
"కలకత్తా" కప్పు
ఆదివారము 22 ఫిబ్రవరి 1953
"బొంబాయి కప్పు"

వాయిదాలపై
పైకిక్కు కట్టుమివనులు పైవుపైబట్లు ఇతరా అనేక యితరవస్తువులు నేల 1 టికి రూ10/ వంతున తేలికగా చెల్లించగల వాయిదాల పద్ధతిన యిప్పుడు మీరు పొందవచ్చు వివరాలకు వ్రాయండి:
British trading company(India) (APM), jawahar nagar Delhi6

మనోహ్లాదమైన చల్లదనం
హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డ్ అమ్లా
తలనూనె
దాని నాణ్యత సువాసన పాటలేనివి పుష్కలముగా కేశములను పెంచుటకు ప్రశస్తమైనది
వేటి నుండి వాడటం మొదలు పెట్టండి పెద్దపాపులన్ని బ్రతోసు దొరకును.
బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్ కళాయ్‌గాండర్ & కంపెనీ
41 బందిరువీధి మద్రాసు.

వైద్యము
విరసాయమై చాకలయిన మా 72 పోలిమేరా ఉద్దావరములతో అన్ని వ్యాధులను స్వయంగా చికిత్స చేసికొనుడు వైద్యములో భార్యానుభవము అవసరము లేదు
గాంధీ హోమియోపాథిక్ హాల్
మేజిస్టిక్ టు కోర్టువద్ద కాకినాడ

ప్రింటింగు మిషనరీ
ఫ్లాట్‌బెడ్ ట్రెడిల్ పైకి పరిశోధిత్తస్థాపక ప్రింటింగు ప్రెస్సు, గిలియోటిన్ కటింగ్ మ్యా, హాండ్లర్ మాడల్, ట్రెడిల్ ఫోలియో క్రెడిల్ మిషనలు జపాన్ తయారు, అమ్మకమునకు సిద్ధముగా నున్నవి వివరములకు: U P S Ltd 42 Broadway, Madras 1

రు 5/ లకే

ఆది విహాదగును
ఏ కరెంటుగాని బేటరీగాని లేకుండా స్వప్నమగా మధురముగా పాడును దీన్ని ప్రవాహము చేయుటకు స్వప్నదరశే యిస్తున్నాం వెల నెం 555 రు 5/ స్పెషల్ రకము నెం 666 రు 7/8 ఎక్స్ట్రా స్పెషల్ నెం 777 రీలక్సు రు 9/8 పోస్టేజి రు 2/8 పూర్తి పొమ్ము ముందుగానే పంపు వారికి పార్సెలు పోస్టేజి ఉచితం నేరే వ్రాయండి
AMERICAN CORPORATION
Post Box 86 (A P M) Amritsar

పాలసుగంధ లేహ్యం
సవాసేహములు మేహపొడలు మచ్చలు, కురుపులు / దద్రువ్యాధులు మరు మల బద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును 20 తులముల డబ్బీ రు 2-0-0 పోస్టేజి ప్రత్యేకము
పి సి ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం పెరిదేపి (నెల్లూరు జిల్లా)

(బహిష్టు) కి హేతువువలన ఆగిపోయినను పక్షిని (గవర్నమెంటు రిజిస్టరు) పేరిందనవో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలగుటకును రు 700 వంతా విరోధమునకు పర్యాలోచనాశక్తిగలదు రూ 4/ ఎంతకాలము రూ 7 8 0 పి పి. ఆర్డరు14.
(ఒరుబీజము) పిల్ల కాయ కాయ ఒరుబీజము కాకరోగము పి. పౌండ్ ఆయిలోగ్ పెంచనే విధానంపనుకును మొదలగునవి పొప్పి కాపు కీళ్లకు పోకుండు ఉ 4 తోనికి తుంచు రూ 3.
KAVIRAJ R N CHAKRAVARTY A P
BHAWANIPORE — CALCUTTA 25.
డ్రగ్గిస్టులు: మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్ 157 బ్రాడ్వే మద్రాసు
ఏజంట్లు అప్పాఅండ్ కంపెనీ, మద్రాసు

చంద్రుడి ప్రణయం

(7-వ పేజీ తరువాయి)

బద్ధకాన్ని వదిలుకున్నాడు పూర్వం మూడిరి నాలుగు దీపులుమాత్రం తిరిగి వచ్చెయ్యక క్రమంగా పూరంతా తిరగటం చేస్తుకున్నాడు ఎనుగు చేతనంచేతనతో కూడా మరో ప్రాణి జీవిస్తోంది అయినా యిది కష్టమని ఎంచలేదు వాడికి

ఒకరోజురాత్రి యిద్దరూ పన్నెలలో పడుకున్నప్పుడు "నీకు చదువు వచ్చా?" అని అడిగింది కమల చంద్రుడిని చంద్రుడు యీ ప్రశ్నకు చాలా చింతపడి నవ్వు బలేదానిలాగా వున్నావే నాకు చదువెలా వస్తుంది? నాకేకాదు, మావాళ్ళకి ఎవ్వరికీకూడా రాదు అని ఒకక్షణంఆగి "నీకువచ్చా?" అని అడిగాడు "వచ్చు" అని చెప్పింది కమల చంద్రుడు ఏం మాట్లాడలేదు కొంతసేపాగి కమల తిరిగి "నేనుబాగువు చెప్తాను నేర్చుకుంటావా చంద్రా?" అని అడిగింది ప్రేమగా చంద్రుడు వుత్సాహంతో పరిశవన్నాడు

మరువాడు చంద్రుడు తిను కూడు చెట్టెన డబ్బులు పెట్టి ఒక పలక కొని తెచ్చుకున్నాడు కమల అతనికి అక్షరాలు రాసిచ్చింది అతను చాలా శ్రద్ధతో దిద్దాడు ఈ విధంగా రోజూ కమలచేతి చదువుచెప్పించుకోవాగాడు చంద్రుడు కొద్దిరోజుల్లో అక్షరాన్నీ వచ్చినయి తనకు యిలా చదువు వస్తున్నందుకు వాడు వుప్పొంగిపోయేవాడు తన స్నేహితులతో అప్పుడప్పుడూ "నా భార్య నిజం గా దేవత నన్ను చూశారా ఎలా బాగుపరుస్తుందో" అని చెప్పి సంతోషపడుతూ వుండేవాడు బాబ్బు కూడా వీడిని చాలా మెచ్చుకుని నిజమేరా లేకపోతే ఆమెకూడా మనిషికి బయలు దేరకుండా నీ మీద కిద్దరికీ పరిపక్వ అహారం లభిస్తుంది మాలో ఎవరికైనా ఆ అదృష్టం పట్టిందీ? మాతో పాటూ వెంట వాళ్లూ వుండాల్సిందే" అనేవాడు తమ భార్యల్ని తలచుకుని చింతపడుతూ తన కమలని స్నేహితులు కూడా మెచ్చుకోవటం చాలా సంతోషం కలిగించేది చంద్రుడికి

ఈ విధంగా చాలా కాలం గడిచిపోయాయి చంద్రుడికి చదువుమీద ఆసక్తి పన్నగిల్లింది ఉత్తరాలు చదవటంమటుకు నేర్చుకుని అంతటతో ఆపేశాడు. అయినా కమలమీద మమకారం ఏమాత్రం తగ్గలేదు. రోజు రోజుకి ఆమె అంటే చాలా ప్రీతి చూపుతూవుండేవాడు. చంద్రుడు ఆమెను ఎప్పుడూ ఖిషాటపకు పోనివ్వలేదు "నీకెందుకు? నువ్వు యింట్లో కూర్చో" అనిచెప్పి తిను ఒక్కడే బయలు జరేవాడు కమలమాత్రం అప్పుడప్పుడూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుని పరితపిస్తున్నట్లు కనబడేది. అప్పుడు చంద్రుడు ఆమెవెంట చేరి "విచారిస్తున్నావా కమలా? ఎందుకూ?" అని అడిగితే ఆమె లేదు అని "ఏమీలేదు" అని సమాధానం చెప్పేది ఆమె అప్పుడప్పుడూ ఆ స్థితిలో ఎందుకు వుంటుందో అర్థం కాలేదు చంద్రుడికి అయినా కమల కూడా అత్యధికమైన ఆదరం చూపేది "చంద్రా! చంద్రా!" అని అతనిని పిలుస్తూ ఎంతో సంతోషం కలిగించేది ఆమె అందానికి తగిన అలంకరణ, పరిధైన బట్టలు లేనందుకు విచారించేవాడు చంద్రుడు.

ఆ రోజు చంద్రుడికి కొంచం జ్వరం తగిలింది పర్వాలేదు చెమ్మని తోసుకుని తిరిగాడు కాని మరుసటి రోజు మరింత తీవ్రమయింది పడుకున్న కోటినుంచి లేవటం కష్టమయిపోయింది. కమల అతనిదగ్గరకూర్చుని ఉపచర్యలుచేసింది. మూడురోజులు గడిచినా జ్వరం తిరుగుముఖం పట్టలేదు వాళ్ళకులంలోని వైద్యుడువచ్చి ఏ జీవో ఆకులనూరి పసర్లుతియాగు చేసి యిచ్చిపోతున్నాడు కాని దేనివీ ప్రయోజనంలేక పోయింది ఈలోపు గా కమలప్రోద్బలంవల్ల దాచినడబ్బు కాస్తా ఖర్చుఅయిపోయింది చంద్రుడు చూస్తే పడుకోటంతప్ప కూర్చునే స్థితిలోలేదు ఇంట్లో ఏముంది తినటానికి? అందుకని కమలతనువిక్షోటనకు బయలుజరుతె నంది మొదట చంద్రుడు "వద్దు" అన్నాడు కాని యింక కర్తవ్యంతిరం ఏముంది? ఒకరోజాన కమల కోరెపుచ్చుకుని బయలుజేరింది ఆమె ఇదివరకు యీ పని చేయటానికి సిద్ధపడినా చేయవలసిన అగత్యం యీ వాటికి కలిగింది కొంతెంకష్టమే అని పించింది పాపం

కమల వెళ్ళినప్పటినుంచీ చంద్రుడు ఆమెకోసం నిరీక్షిస్తూ పడుకున్నాడు వాడినమనస్సుకు ఏమిటో బాధగావుంది తనకు ఇంతిజర్వం ఎప్పుడూ రాలేదు కాస్తాకూస్తో ఎప్పుడైనా తగిలి జ్వరానంతటదేపోయేది కాని యీసారి తనను యింతఅశక్తుణ్ణి చేసిందేమిటి? ఏమేమిటో ఆలోచించుకుంటూ చాలా సేపు గడిపాడు ఇంతలో బయటఅడుగుల చప్పుడు వినిపించింది తలయెత్తి చూసేసరికి కమల ప్రవేశించింది

చంద్రుడు ఆనందంతో "ఇంత ఆలస్యం చేశావేమిటికమలా?" అని అడిగాడు కమల చిరునవ్వుతో "ఆలస్యమయిందా? రోజూ నువ్వుతప్పే పనుయాని కంటే ఎంతమందుగాకవచ్చావో తెలుసా?" అన్నది కాని చంద్రుడు అప్పటికి సమయం ఎంతయిందో నిర్ణయించుకోలేక పోయాడు కమల పంచీలోంచి ఒకరూపాయి తీసి చంద్రుడికి చూపించింది వాడు ఆశ్చర్యపోయి "ఇవెక్కడిది?" అని అడిగాడు. కమల జవాబు చెప్పింది తను అన్నియిళ్ళదగ్గిరా అలగి బిచ్చం వెయ్యమని అడుగుతూ పోతూంది అంతలో ఒక మేడ అమె పరిచితస్థానమయింది అక్కడ కూడా నిల్చుని అరిచింది మామూలుగా అంతలో ఒక పలభయి ఏళ్లాయన బయటికి వచ్చి తనవంకచూసి చాలా జాలిపడ్డాడు వెంటనే లోపలింటి రూపాయితీసి తనకందిచ్చి "రేపుకూడా రావాలేదయినా యిస్తాను" అన్నాడు పాపు భూతితో తను అది తీసుకుని మరక్కడికి పోకుండా యిక్కడికి వచ్చేసింది ఇదీ కమల చెప్పినదాంట్లోని సారాంశం అదివిని చంద్రుడు సంతోషించి, "లోకంలో ధర్మాత్ములు చాలామంది వున్నారు" అన్నాడు ఆరోజురూపాయి పెట్టి తనకు కావలసిన పదుకులు తెచ్చింది కమల

మరువాడు కమల తిరిగి ఒక రూపాయి తెచ్చింది. అంతే ధర్మాత్ముడెవరో అని వింతపడాడు చంద్రుడు ఆరోజు నూంచీ కమలలేనా ఆయన యిచ్చాడని ఒకటి, రెండో తెస్తూనేవుంది చంద్రుడు ఆమె అలవట కలిగించుకోవడం కాకే డబ్బు తెస్తున్నదని సంతోషించేవాడు కాని కమల అదీ మామిదిగా కనిపించేది. ఎప్పుడూ వంటరిగా కూర్చుని ఏదో ఆలోచిస్తూ వుండేది ఆమె ముఖంలో మునపటి వుత్సాహం నశించిపోయింది

క్రమక్రమంగా చంద్రుడు ఆరోగ్యవంతుడవుతున్నాడు అతని ముఖంలో కాంతి, కళ పెరగసాగింది కాని కమలమాత్రం ఎప్పుడూ ముభావంగా వుండసాగింది ఒకరోజురాత్రి మామూలుగా యిద్దరూ పడుకుని వున్నారు. సుమారు పన్నెండు గంటలయివుంటుంది అందరూ నిద్రపోతున్నప్పుడు కమల నిశ్చబ్దంగా లేచింది నెమ్మదిగా చంద్రుడి దగ్గరకు జరి అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది ఎంతో ప్రశాంతంగా నిద్రపోతున్నాడు పాపం నిద్రపోతూ కూడా ఎందుకో చల్లని చిరునవ్వు నవ్వాడు ఈ దృశ్యం చూస్తున్న కమల కన్నులనుండి అప్రయత్నంగా నీటిబిందువులు జారిపడినయి కమల ఏడుపొస్తోంది నిశ్శబ్దంగా కొంతసేపు అలా గడిచిం తర్వాత కన్నీరుతుడుచుకుని తిరిగి అతని ముఖంలోకి చూచింది నీలేలు మరువలేను చంద్రా ఆపదలో వున్న నన్ను చేరదీసి రక్షించావు అటువంటి నిన్ను మోసగించి వెళిపోతున్నాను" అన్నమాటలు ఆమె నోటినుంచి గద్గదికంగా వెలువడినయి తర్వాతి ఆమె యింకా ఎక్కువ అలస్యం చెయ్యలేదు అనుకున్నట్లే అడుగులు వేసుకుంటూ బయటికి వచ్చింది ఒకసారి అటూరి పాకవంక నిశ్చలంగా చూసి ఆ నిశీధంలో నీడలాగ పడిచి పోయింది

తెల్లవారింది చంద్రుడు నిద్రనుండి లేచాడు కాని ప్రక్కచూస్తే కమల కనిపించలేదు అంతే వేకువనే ఎక్కడపోయింది? అర్థంకాలేదు ఒక అరగంటసేపుమాత్రం ఓపికతో చూడగలిగాడు ఆమె రాకపోవం కాని అర్థరాత్రే అదృశ్యమయిపోయిన కమల తిరిగి తన దగ్గరకు వచ్చేందుకు నిశ్చయించుకోలేదని అ అనాయకుడికంతు తెలుసు? ఎంతసేపటికీ కమల రాకపోయేటప్పటికి ఏమీ పూహించుకోలేకపోయాడు బయటికివచ్చి ఎండ వచ్చేవరకూ ఎదురుతెన్నులు చూశాడు రోజు పుదయాన్నే తినను నిద్రనుండి లేపి చిరునవ్వుతో పలకరించే కమల కనిపించకపోయేటప్పటికి పిచ్చిగా వుంది చంద్రుడికి వెర్రి ఆవేశంతో వూరిలోకి పోయి పలువైపులా గాలించాడు. ప్రయోజనం లేకపోయింది మధ్యాహ్నం మరేసరికి విసిగి ఇంటికివచ్చాడు కమల యిలా తనను ఎందుకు వదిలిపోయిందో అర్థం కాలేదు అతనికి "కమలా నామీద కోపంవచ్చి వెళ్లిపోయావా? నేనేం చేశానని అంతకోపం నిన్ను కూడా సుఖపెట్టకపోవటానికా అలుక పెంచి రాయిలా బ్రతుకుతున్న నన్ను నువ్వు వచ్చి పూర్తిగా మార్చివేశావు నా జీవితం అమృత ప్రాయంచేశావు కాని ఫుల్లీ ఎందుకు వెళిపోయావు?" అని శూన్యంలోకి చూస్తూ బయటికి అన్నాడు చంద్రుడు

వారంరోజులు గడిచిపోయాయి. కమలలేని జీవితం నరకంగా తోచింది చంద్రుడికి అతనిపద్ద కొద్దికాలంలోనే హృదయంలో ప్రేమజ్యోతి వెలిగించింది కమల. కాని దొలా వచ్చిందో అలానే వెళ్లిపోయింది ఆమె రాకముందు చంద్రుడిలో ఎటువంటి వ్యత్యాసం లేదుగాని వెళ్లిపోయిం తర్వాత తీరని బాధగా కనిపించింది. యీ వారం రోజులూ విచ్చానికి కూడా వెళ్లలేదు. యెప్పుడూ ఆ చెట్టుక్రింద కూర్చుని కాస్తాకూస్తో ఎప్పుడైనా తగిలి వాడానంటటదేపోయేది కాని యీసారి తనను యింతఅశక్తుణ్ణి చేసిందేమిటి? ఏమేమిటో ఆలోచించుకుంటూ చాలా సేపు గడిపాడు ఇంతలో బయటఅడుగుల చప్పుడు వినిపించింది తలయెత్తి చూసేసరికి కమల ప్రవేశించింది

చంద్రుడు ఆనందంతో "ఇంత ఆలస్యం చేశావేమిటికమలా?" అని అడిగాడు కమల చిరునవ్వుతో "ఆలస్యమయిందా? రోజూ నువ్వుతప్పే పనుయాని కంటే ఎంతమందుగాకవచ్చానో తెలుసా?" అన్నది కాని చంద్రుడు అప్పటికి సమయం ఎంతయిందో నిర్ణయించుకోలేక పోయాడు కమల పంచీలోంచి ఒకరూపాయి తీసి చంద్రుడికి చూపించింది వాడు ఆశ్చర్యపోయి "ఇవెక్కడిది?" అని అడిగాడు. దూరంనుంచి పడిచివచ్చి కాలిచెట్టు వద్దకు రాగానే దానివంక, ప్రక్కన వున్న పాకవద్ద పరిశీలనగాచూస్తూ అగిపోయాడు అంతలో పిచ్చివాడిలా కూర్చుని శూన్యలోకంలోకి చూస్తున్న చంద్రుడు అతనిదృష్టిని ఆకర్షించాడు మెల్లి మెల్లిగా చంద్రుడిదగ్గరకు వచ్చి ఆగి "ఎవరుబాబూ నువ్వు" అని ప్రశ్నించాడు ఏదో లోకంలో విహరిస్తున్న చంద్రుడిమనస్సు వచ్చిన బాహ్య ప్రపంచంలోకి వచ్చిపడ్డది అపరిచితునివంక నింతగా చూసి "ఇంతకుముందు మీరేమని అడిగారు?" అయినా నే నెవరో తెలుసా? ముష్టివాడ్ని ఇప్పుడు అభాగ్యుడ్ని కూడా ఏమిటిలా వాపుతున్నానని పరిహాసిస్తున్నారా? వెళ్లిపోండి బాబూ నాతో మాట్లాడవలసిన పనేముంటుంది? "అన్నాడు విషాదంగా అపరిచితుడు యితనివంక విచిత్రంగా జాలిగాచూసి "నీ పేరు చంద్రుడేనా?" అని అడిగాడు

"అవును బాబూ నా పేరు చంద్రుడు అమావాస్యనాడు మీ రెప్పుడేనా చంద్రుడ్ని చూశారా? నేను అమావాస్యనాటి చంద్రుడ్ని అయినా నా పేరు మీకెలా తెలిసింది బాబూ?" అన్నాడా అభాగ్యుడు.

అపరిచితుడు మరోసారి మాట్లాడలేగు జేబులోంచి ఒక బట్టుపైన చిన్న పంచీ ఒకవుత్తరం తీసి చంద్రుడికి చేయికి యిచ్చి "ఇది నీకు కమలమ్మగారు యిమ్మన్నారు. నన్నింకేమీ అడగకు వెళ్లిపోతున్నాను" అని చెప్పి పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు చంద్రుడి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది కళ కళ యింట్లోకి నడిచి దీపం వెలిగించాడు పంచీలో ఏమున్నదో అని విప్పి చూసేసరికి అన్నీ పదిరూపాయలనోట్లు కనిపించాయి అవ్వి సుమారు రెండు వందలనోట్లు వుంటాయి అంటే రెండు వేల రూపాయలు చంద్రుడి కళ్లు చెదిరిపోయాయి సంబాళించుకుని వుత్తరం తీసి చదివాడు

ప్రియమైన చంద్రా!

నిన్ను విడిచి వెళ్లి పోయినందుకు పన్నుతుమించు చిన్న తేవాప భోగభాగ్యాల్లో తులతూగిన దాని పవటం వల్ల నా మనస్సు నిరసంపద లనుభవించటానికి పురకలు వేసింది నాకు రోజూ డబ్బుయిచ్చి పని చేయవారని చెప్పాను, ఆయన చాలా ధనవంతుడు కాని భార్యచనిపోయిందట పిల్లలుకూడా ఎవరు జన్మించలేదు పన్ను మానీ ఆయన చనువు చేసుకుని పన్ను పెళ్లి చేసుకుంటానా? అని అడిగాడు నేనంగీకరించలేదు నాకు ఒక భర్తవున్నాడని చెప్పాను కాని ఆయన నా చరిత్ర అంతా అడిగి తెలుసుకుని, నీకూ నాకూ ఎటువంటి సంబంధం వుందో గ్రహించి పన్ను బలవంతం చేశాడు. ఏం చెయ్యను? బీదతనంలో జీవించటానికి యిష్టంలేక, అనుభవించబోయే సంపదను నాశనం చేసుకోలేక ఒప్పుకున్నాను కాని యీ పూట్లో వుంటే నిన్ను మరిచిపోవటం అసంభవమని యింకోపూరు వెళ్లిపోదామన్నాను ఆయన పరిశవన్నాడు. అందుచేత నేను తూపూరు వచ్చేశాను చంద్రా పన్ను ఆపరించిన నీకు యిలా కృతఘ్నురాలు చూపినందుకు మన్నించమని ప్రార్థిస్తున్నాను నీకు యీ డబ్బుపంపిస్తున్నాను దానితో ఏదయినా వ్యాపారం చేసుకో నా గురించి వివరాలు ఏమీ తెలుసుకోవటానికి ప్రయత్నించవద్దు. సెలవు

"కమల"

అని రాసివుంది అందులో చంద్రుడి కళు గిర్రునతిరిగిపోయాయి చేతులోని వుత్తరం అతనికి తెలియకుండానే జారిపోయింది ఏ మూలో చింతుకోటానికూడా శక్తిలేకపోయింది "కమలా" అని మాత్రం గట్టిగా అరచి భూమిమీద కూలిపోయాడు ఆకాశంమీద కూడా చంద్రుడు కనిపించలేదు ఆ రోజు అమావాస్య

మరువాటి వుదయం చంద్రుడిని చూద్దామని వచ్చిన స్నేహితులకు అతనిస్థితం మాత్రంఆశ్చర్యం కలిగించింది ఆ పాకలో పలువైపులా చెల్లా చెదురై పడివున్న పదిరూపాయిలనోట్లు కూడా కనిపించాయి

మాస్కో ఆస్పత్రిలో గోపాలన్ కు చికిత్స

మదరాసు, ఫిబ్రవరి 18: రష్యా వెళ్లిన భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఏ కె గోపాలన్ గారు మాస్కోలోని క్రెమ్లిన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, భారత దేశానికి తిరిగి వచ్చుటకు సురికోన్ని నెలలపట్ట వచ్చునని రష్యా నుండి నిన్న తిరిగి వచ్చిన శ్రీ ఎస్ వి. ఆదిత్యన్ గారు చెప్పారు. జనవరి 24 తేదీ మాస్కోలోని క్రెమ్లిన్ ఆసుపత్రిలో తను గోపాలన్ గారిని కలుసుకున్నానని, గోపాలన్ గారు 'అక్యూట్ పైలోనెఫ్రిటిస్' అనే వ్యాధితో బాధపడుతున్నారని ఆదిత్యన్ గారు చెప్పారు. గోపాలన్ గారికి మలబద్ధకం, హృద్రోగము గూడా గలవు ఫిబ్రవరి మొదటి వారంలో వారు ఆసుపత్రినుండి బయటకు రాగలరని భావించడమైనదని ఆ తరువాత ఒక ఆరోగ్య ఆశ్రమంలో 2 నెలలు గడిపి భారతదేశానికి రాగలరని ఆదిత్యన్ గారు అన్నారు

గోపాలన్ గారు రష్యా కమ్యూనిస్టు పార్టీ 19 వ మహాసభలో పాల్గొన్నారని, స్టాలిన్ ప్రక్కన కూర్చుండగా కూర్చున్నారని, భారత దేశాన్ని గూర్చి స్టాలిన్ గారు గోపాలన్ గారిని ప్రశ్నించారనిగూడ ఆదిత్యన్ చెప్పారు

మాస్కో రేడియో లో తను ప్రసంగించలేదని గోపాలన్ చెప్పినట్లు ఆదిత్యన్ చెప్పారు.

'ఆంధ్ర' లోటు రాష్ట్రంకాదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం

స్వాయత్తరాష్ట్రంగా ఏర్పడుతూ ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగా రెండు కోట్ల రూపాయలు లోటు రాష్ట్రం అవుతుందని అందరూ చెయ్యబడినట్టు పత్రికా నివేదికలతో అన్నారు. పత్రికలలో ప్రకటించబడ్డది

ప్రభుత్వం ఎలాగూ రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యటానికి నిశ్చయించుకున్నది, లోటురాష్ట్రమూ లేదా అనే విషయాన్ని యిప్పుడు తిరిగించవలసిన పని లేకపోయినా, పంచవర్షం మధ్యలో యిది జరుగుతోంది కనుకనూ ఈ అంచనాల ప్రకారం ఈ పంచవర్షానికి ఆదాయ వ్యయాలు పంపిణీ జరుగుతుంది కనుకనూ, దాని సంకలేమో పరిశీలన చేయవలసిన అవసరం యేర్పడుతోంది.

ఈ రెండు కోట్ల లోటూ, 1951-52 బడ్జెటు లెక్కలమీద ఆధారపడి నిర్ణయించటం జరిగింది 1951 52 బడ్జెటు రెండురాష్ట్రాలకూ విడివిడిగా వేసిందేగాని ఆంధ్రరాష్ట్రానికంటూ ప్రత్యేక ఆదాయవ్యయపట్టిక యేమీలేదు ఈబడ్జెటులో తొలి లెక్కల ప్రకారం వ్యయం 6247 04 లక్షలని చూపబడ్డది వేరే రివైజు చేసిన బడ్జెటువ్యయం 6857 64 లక్షలు వుంది హాంచూగారికి యిచ్చిన వ్యయసంఖ్య 6448 84 లక్షలు అంటే తొలిలెక్కలపైన అదనం వ్యయం 198 80 లక్షలు అంటే దాదాపు 2 కోట్ల రూపాయలు తొలిలెక్కల కున్నా పర్యవసాన వ్యయానికన్నీ యింతే తేడావుండటానికి కారణం యేమిటో మనం తేలికగా అవగతం చేసుకోవచ్చు

1951 52 సంవత్సరం, స్వాతంత్ర్యం లభ్యతానంతరం ప్రప్రథమంగా ఎన్నికలు జరిగిన సమయం అందుచేత యీ వ్యయం మంత్రులు ధరవహవ్యయంగా మనం తేలికగా అర్థం చేసుకోవచ్చు అందుచేత ఈ మొత్తాన్ని ఆంధ్రరాష్ట్రం నెత్తినపడ్డటం అక్రమం అయిదు కోట్లలో ఈ 2 కోటూ తీసివేస్తేయిక 3 కోట్లూ కనిపించుతోంది.

న్యాయమూర్తి వాంచూ ఢిల్లీకి తిరిగి వస్తూ ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగా రెండు కోట్ల రూపాయలు లోటు రాష్ట్రం అవుతుందని అందరూ చెయ్యబడినట్టు పత్రికా నివేదికలతో అన్నారు. పత్రికలలో ప్రకటించబడ్డది

ప్రభుత్వం ఎలాగూ రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యటానికి నిశ్చయించుకున్నది, లోటురాష్ట్రమూ లేదా అనే విషయాన్ని యిప్పుడు తిరిగించవలసిన పని లేకపోయినా, పంచవర్షం మధ్యలో యిది జరుగుతోంది కనుకనూ ఈ అంచనాల ప్రకారం ఈ పంచవర్షానికి ఆదాయ వ్యయాలు పంపిణీ జరుగుతుంది కనుకనూ, దాని సంకలేమో పరిశీలన చేయవలసిన అవసరం యేర్పడుతోంది.

ఈ రెండు కోట్ల లోటూ, 1951-52 బడ్జెటు లెక్కలమీద ఆధారపడి నిర్ణయించటం జరిగింది 1951 52 బడ్జెటు రెండురాష్ట్రాలకూ విడివిడిగా వేసిందేగాని ఆంధ్రరాష్ట్రానికంటూ ప్రత్యేక ఆదాయవ్యయపట్టిక యేమీలేదు ఈబడ్జెటులో తొలి లెక్కల ప్రకారం వ్యయం 6247 04 లక్షలని చూపబడ్డది వేరే రివైజు చేసిన బడ్జెటువ్యయం 6857 64 లక్షలు వుంది హాంచూగారికి యిచ్చిన వ్యయసంఖ్య 6448 84 లక్షలు అంటే తొలిలెక్కలపైన అదనం వ్యయం 198 80 లక్షలు అంటే దాదాపు 2 కోట్ల రూపాయలు తొలిలెక్కల కున్నా పర్యవసాన వ్యయానికన్నీ యింతే తేడావుండటానికి కారణం యేమిటో మనం తేలికగా అవగతం చేసుకోవచ్చు

1951 52 సంవత్సరం, స్వాతంత్ర్యం లభ్యతానంతరం ప్రప్రథమంగా ఎన్నికలు జరిగిన సమయం అందుచేత యీ వ్యయం మంత్రులు ధరవహవ్యయంగా మనం తేలికగా అర్థం చేసుకోవచ్చు అందుచేత ఈ మొత్తాన్ని ఆంధ్రరాష్ట్రం నెత్తినపడ్డటం అక్రమం అయిదు కోట్లలో ఈ 2 కోటూ తీసివేస్తేయిక 3 కోట్లూ కనుపించుతోంది.

ఇక కేంద్రప్రభుత్వం గ్రాంటులు: అభివృద్ధి ప్రణాళికల గ్రాంటులలో 106 60 లక్షలలో 88 38 లక్షలు మాత్రం కేటాయించారు ఇది జనాభా దామాయిపాను పేరామన్నారు కనుక నివారణ, గ్రామీణాభివృద్ధి వగైరా ప్రత్యేక గ్రాంటుల విషయంలో "అవసరాల" మాత్రాన్ని అవలంబించామన్నవారు ఈ పద్దుపనయం అదే మాత్రాన్ని అంగీకరించకపోవటం జరిగితే యీ మొత్తం 8 60 లక్షలు అదనపు అవసరాలని వచ్చింది.

అవసరాల సిద్ధాంతాన్ని అనుసరిస్తే యీ మొత్తంలో 68 22 లక్షలు ఆంధ్రరాష్ట్రం కాబట్టి జనకట్టవలసి వుంటుంది ఇది యిలావుండగా పాకిస్తానున్నుల ముదరాక్రమణ ఇచ్చిన గ్రాంటు, పాకిస్తానుపండించే జిల్లాలకు రావలసిందిగాని పండించని జిల్లాలకు రాదుకదా? ఈ మొత్తం 56 లక్షల లోనూ కనీసం 50 లక్షలైనా ఆంధ్రరాష్ట్రం కాకాకు జనకట్టవలసి వుంటుంది కేవలం 19 6 లక్షలు ఆంధ్రరాష్ట్రానికి పంచటం శుద్ధఅక్రమం ఇక అడవులమీదవచ్చే మొత్తం ఆదాయం 207 85 లక్షలలో ఆంధ్రరాష్ట్రానికి 59 73 లక్షలు పంచారు ఆంధ్రప్రాంతంలోని అడవులని స్థిర్తం 57% పరరూపుంది కనుక 57% ఇవ్వవలసివుంది అలాగే రవాణాదారుల విషయం 44% అంటే 80 లక్షలు కావలసివుంది పబ్లిక్ వర్క్సు విషయంలో (రవాణాదారులు మినహాయించి) ఇదమిద్ధమని పంపకానికి ఒకసూత్రమేదీ నిర్వచించబడ్డ లేదు కనుక సమానంగా అంటే 81 74 లక్షలు వ్యయం చేసి పంచాలిగాని, 62 85 లక్షలు వ్యయం తెలుగు ప్రాంతాల కాకాలకు చెయ్యకూడదు ఇక విద్యుచ్ఛక్తి ఆదాయం పంపకం సరి విచిత్రంగా వుంది వ్యవసాయం ఆదాయం విషయంలో ఏప్రాంతంనుంచి ఎంతఆదాయం వచ్చేదీ విడివిడిగా చూడనివారు, విద్యుచ్ఛక్తివిషయంలో ఈ సూత్రంఅనులు జరపటంచిత్రం దక్షిణప్రాంతాలలో ఈ పద్దుక్రింద పెట్టుబడివ్యయం అమితంగా జరిగిందనే తీరిగాదా అల్లావుండగా, ఆదాయంలో ఆంధ్రప్రాంతం 81 74 లక్షలు తగ్గించితీసుకోవాలటం ఎక్కడిధర్మం? పైవిషయాలన్నీ లెక్కకట్టుకుంటే ఆంధ్రరాష్ట్రం యొక్క ఆదాయపుఅందనా ఇంకా 181 రిర లక్షలు పెరుగుతుందని తేలుతోంది

ఇవికాక కేవలం "అవసరాల" సూత్రాన్ని అనుసరించి తేలిన మినహాయింపులు 66 31 లక్షలలో ఆంధ్రప్రాంతానికి 80% రావాలి అంటే 58 లక్షలు (ఇప్పుడు వసేంది 24 లక్షలు) గ్రామీణాభివృద్ధి పథకాల క్రింద 118 26 లక్షల గ్రాంటులో 66/ రావాలి అంటే 78 84 లక్షలు (ఇప్పుడు వసేంది 43 రిలక్షలు)

బడ్జెటు లేదాలో చూపిన 2 కోట్లు తదుపరి పద్దులలో చూపిన వ్యత్యాసాలు 188 రిలక్షలు మినహా మొత్తాలలో చూపిన వ్యత్యాసాలు మొత్తం 68 లక్షలూ కలిసి 4 కోట్ల రిలక్షలు లోటుగా చూపబడుతున్న రికోట్లలో ఈ మొత్తం తీసివేస్తే,ఎంత లోటు?

ఇది మదరాసు నగరం యెత్తులో కుండానే మదరాసు సంగతి ఎందుకు తేలవలసిందంటే ఆంధ్రజిల్లాలుపోనుమినహా రాష్ట్రం 48 లక్షలు మిగులురాష్ట్రమవుతుందని తేల్చటంలో మదరాసునగరం ఆదాయం మిగులు 8 60 కోట రూపాయలు దాంట్లో చేర్చారు పైవిధాలబల్ల ఆంధ్రరాష్ట్రంలోటు రాష్ట్రం కాదని తేలుతున్నది కనుక ఈ సంవత్సరం ఆదాయవ్యయాల పంపకం రెండు కోట్ల లోటు అన్న పొరపాటు అంచనాల ప్రకారం జరుగకపోయినదు ఇది వర్తమాన పంచవర్షాల ఆదాయం వ్యయాల పంపకానికి మాత్రం పరిమితమైన విషయం మినహా శేలవలసిన శాశ్వత ఆర్థిక పరిస్థితులు ముదరాల పైనం చేసిన వాంచూగారికి సమర్పించిన నివేదికలో నిస్పష్టం చేశాను.

వరిపంటలో జపాన్ పద్ధతి

సీతానగరములో ప్రదర్శన

రాజమండ్రి, ఫిబ్రవరి 11: భారతీయ కృషివిస్తార ప్రయోగనిభాగ్ వారి యాజమాన్యమున తూర్పుగోదావరి జిల్లా